# టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**టీ మీడియా,జనవరి8,భద్రాద్రి కొత్తగూడెం**
టెట్‌ఉ2026 పరీక్షల నిర్వహణలో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.ఈ పరీక్ష కేంద్రంలో సెషన్‌ఉక్ష్మీకు మొత్తం 100 మంది అభ్యర్థులు కేటాయించగా, అందులో 87 మంది హాజరై 13 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా సెషన్‌ఉక్ష్మీక్ష్మీకు 100 మంది అభ్యర్థులు కేటాయించబడగా, 56 మంది హాజరై 44 మంది గైర్హాజరయ్యారని కలెక్టర్ వివరించారు. రెండు సెషన్లలోనూ పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో

మిగతా 2లో

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 17
సంచిక : 111
పేజీలు : 3
శుక్రవారం, జనవరి 09, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# గంగదేవిగుట్ట.. చదునైంది..



**-తొలుస్తున్న అక్రమార్కులు**

**-రోడ్డు పక్కనే పనులు**



**టీ మీడియా,జనవరి8,మోతె(సూర్యపేట) :** రోజురోజుకు వ్యవసాయ భూమి రేటు పెరుగుతుండడంతో అక్రమార్కుల చూపు సైతం ఆ దిశకు మళ్ళింది. దీనిలో భాగంగానే సహజ సిద్ధంగా ఏర్పడినటువంటి గుట్టలు కొండలు, కుంటలు, చెరువులను సైతం అందిన కాడికి కబ్జా చేసి ఆక్రమించేస్తున్నారు. తర్వాత కొంతకాలం ఏదో ఒక రకమైన పంటను సాగు చేసి పట్టాగా మార్చిడి కోసం అడ్డదారుల్లో ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి ఘటనల్లో కొందరి అధికారుల పాత్ర సైతం ఉందంటూ పలుచోట్ల అభియోగాలు వస్తూనే ఉన్నాయి. సరిగ్గా ఇటువంటి ఘటన ప్రస్తుతం మోతె మండలం తుమ్మగూడెం గ్రామంలో జరిగింది.

**గుట్ట.. చీలింది ఇట్టా**

తుమ్మ గూడెం గ్రామ సమీపంలో గల సర్వే నెంబర్ 331లో 36 ఎకరాల10 గుంటల ప్రభుత్వ భూమి ( గంగదేవి గుట్ట) ఉంది. అయితే దీనిలోనే గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనం, శ్మశానవాటిక, డంపింగ్ యార్డు లను ఏర్పాటు చేసింది. అయితే మిగిలిన భూమిలో ఐదుగురు వ్యక్తుల పేరిట ఆన్ లైన్ లో ఐదు ఎకరాల కంటే ఎక్కువగా చూపిస్తుండడం గమనార్హం. అయితే వీరి పేరు అసలు రికార్డులలో లేకపోగా నేరుగా ఆన్ లైన్ లో ఎలా ఎంటర్ అయింది అనేది భాగతుడికే ఎరుక. ఇక ఇదే సర్వే నంబర్ లో అనుమతులు ఉన్నాయంటూ ఓ వ్యక్తి కొన్ని ఎకరాల విస్తీర్ణంలో తవ్వకాలు జరుపుతుండడం గమనించదగిన విషయం. అలాగే పైవైపున వ్యవసాయ భూములున్న రైతులు వారి పొలాలకు వెళ్లేందుకు దారిగా కొంతమేర గుట్టను వాడుకుంటున్నారు.

**అదును చూసి చదును :** అయితే చెరువుని ఆనుకుని ఉన్న ఈ గంగ దేవి గుట్టను ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయిపేటకు చెందిన ఓ వ్యక్తి ఏకంగా రాళ్లను తొలగించే యంత్రాలు తెచ్చి కొన్ని రోజులుగా తొలగించేస్తున్నాడని స్థానికుల ద్వారా తెలుస్తుంది. అయితే నిబంధనలకు విరుద్ధంగా

మిగతా 3లో




## ఫిబ్రవరి15 నాటికి

# మిర్చి మార్కెట్ పనులు





**-వ్యవసాయశాఖకార్యదర్శి సురేంద్ర మోహన్**

**టీ మీడియా,జనవరి8,ఖమ్మం:**మిర్చి మార్కెట్ యార్డ్ మొదటి దశ ఆధునీకరణ పనులు ఫిబ్రవరి 15 నాటికి పూర్తి చేయాలని వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ తెలిపారు.ఖమ్మం లోని మిర్చి మార్కెట్ యార్డ్ లో చేపట్టిన ఆధునీకరణ పనులను గురువారం వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూలి మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణలో భాగంగా రాబోయే మార్కెటింగ్ సీజన్ లో మిర్చి తరలింపుకు అనుకూలంగా ఉండేందుకు అవసరమైన అదనపు మార్కెట్ షెడ్స్, ఇతర స్ట్రక్చర్ల నిర్మాణ పనులను ఫిబ్రవరి 15 వరకు పూర్తి చేయాలని అన్నారు. రైతులు మార్కెట్ యార్డ్ లోకి రాగానే మంచి అనుభూతి పొందాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అన్ని వసతుల కల్పన ఉండాలన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ లలో ఆరోజు ధర ఎల్ఇడి స్క్రీన్లలో ప్రదర్శించాలన్నారు. ఏజెంట్, ట్రేడర్, రైతులకు లాభసాటి గా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచి గ్రేడ్ కు మంచి రేట్ రావాలన్నారు.ప్రవేశం వద్దనే ఏ లాట్ కి వెళ్ళాలి, ఎంత టైం పడుతుంది, స్లాట్ బుకింగ్, రష్ గురించి రైతుకు పూర్తి సమాచారం ఉండాలన్నారు. రైతు దర్జాగా వచ్చి, స్లాట్ బుకింగ్ చేసుకొని, ధర కూడా పారదర్శకంగా పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. మార్కెట్లో సిసి టివి కెమెరా ల ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులు రాత్రి బస చేస్తే, అందుకు తగ్గట్టు అన్ని వసతుల కల్పన చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, క్యాంటీన్, సోలార్ పవర్, వేయింగ్ బ్రిడ్జ్ ల ఏర్పాట్లు ఉండాలన్నారు. హార్టికల్చర్ అధికారితో

మిగతా 3లో

# శ్రీనివాసరావు మృతి మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

**టి మీడియా , జనవరి 8, సత్తుపల్లి :** బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. గురువారం నాడు యాగంటి శ్రీను మరణ వార్త తెలిసిన వెంటనే నామ తన అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకొని హుటాహుటిన సత్తుపల్లి బయలుదేరి రామానగరంలోని వారి స్వగృహానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి వెళ్లారు. అక్కడ యాగంటి శ్రీను పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తూ మాజీ ఎంపీ నామ బావోద్వేగానికి లోనయ్యారు. శ్రీను మంచి ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని అలాంటి నాయకుడి మృతి బీఆర్ఎస్ పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటన్నారు. ఆయన పార్టీకి అలానే బీసీ నేతగా ఆయన చేసిన సామాజిక సేవ కార్యక్రమాలను కొనియాడటంతో పాటుగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమం లో మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, మాజీ సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లు శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, వనమా వాసు, మాజీ జడ్పీటీసీ కూసంపూడి రామారావు, పట్టణ పార్టీ ప్రెసిడెంట్ షేక్ రఫీ, మాజీ కౌన్సిలర్ చంద్ పాషా, యూత్ నాయకులు వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, సుంకర వాసు, మధిర మాజీ సొసైటీ చైర్మన్ బిక్కీ కృష్ణప్రసాద్, మధిర మండలం మహాదేవపురం గ్రామ సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు మొండితోక జయకర్, యాస రాంబాబు, ఎమ్ నాగేశ్వరరావు, కామా శాంసన్, యం. వెంకటేశ్వరరావు, సాలి విజయ్, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్, హరీష్ తదితరులు ఉన్నారు.





## సిల్వర్ మెడల్ సాధించిన కస్తూర్బా విద్యార్థిని

**-అభినందించిన స్పెషల్ ఆఫీసర్ ఇందిర**

**టి మీడియా , జనవరి8 ,ముదిగొండ :**ముదిగొండ మండలం పరిధిలోని న్యూ లక్ష్మపురం కస్తూర్బా విద్యాలయంలో బానోతు సునిత ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతుంది నవంబర్ 5 నుండి 10 వరకు గోవాలో నేషనల్ యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ల నిర్వహించిన 'నేషనల్ యూత్ గేమ్స్ ఛాంపియన్షిప్ - 2026 పోటీలకు రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించారు. 17 ఏళ్ల వయసు కేటగిరిలో కబడ్డీ పోటీల్లో 4 రాష్ట్రాలతో తలపడి రెండవ స్థానం దక్కించుకొని వెండి పథకం కైవసం చేసుకుంది ప్రస్తుతం బానోత్ సునీత అంతర్జాతీయ పోటీలకు ఎంపికైంది, డిసెంబర్ డిసెంబర్ 29 నుండి జనవరి 5 వరకు అంతర్జాతీయ కబడ్డీ పోటీలు నేపాల్ లో జరిగిన కబడ్డీ పోటీల్లో క్రీడాకారిణి సునీత రెండవ స్థానం సాధించి సిల్వర్ మెడల్ సొంతం చేసుకుంది ఈ సందర్భంగా కే జీ బీ వి స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా విద్యార్థినిని శాలువాతో సత్కరించి అభినందించారు అనంతరం తనకు ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒకరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## ఇందిరా మహిళా శక్తి చీరలు

**పంపిణీ చేసిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి**

**టి మీడియా , జనవరి 8, అశ్వారావుపేట :** ముకమామిడి గ్రామ పంచాయతీ లో మల్లికా,సిరివెన్నెల మరియు సాధన గ్రామ సమైక్య సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మ ప్రారంభించడం జరిగింది. అనంతరం మహిళలకు చీరలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మ మాట్లాడుతూ.ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా చీర ప్రతి మహిళకు అందేలా పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని,డ్వాక్రా గ్రూపులకు సంబంధం లేకుండా ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీర పంపిణీ చేపట్టాలని గ్రామ దీపిక లకు పంపిణీ సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిరివెన్నెల వివో ఏ స్వయం కృష్ణకుమారి మల్లికా వివో ఏ స్వయం లలిత సాధన వివో ఏ తోట అరుణ కుమారి,వివో లీడర్లు కీసరీ సుజాత,కోర్సా లక్ష్మి,మడకం సుబ్బలక్ష్మ మరియు డ్వాక్రా గ్రూపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాం పంపిణి

**ఘనంగా సీమంతం, అన్నప్రాసన వేడుకలు**



**టీ మీడియా,జనవరి08, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలల్లో గురువారం ప్రీ స్కూల్ చిన్నారులకు యూనిఫాం లను అందజేశారు. పోలంపల్లి, వెంకిట్యాతండా, మొట్లగూడెం, పంతులానాయక్‌తండా, చీమలపాడు కేంద్రాలలో నిర్వహించిన వేడుకలలో సర్పంచ్‌లు ధారావత్ హేమలతబాలాజీ, బానోత్ భూలి, పొండుగు పెంటయ్య, బానోత్ ప్రియాంక కుమార్, మాలోత్ లలిత లు చిన్నారులకు యూనిఫాం అందజేశారు. గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన వేడుకలను సాంప్రదాయకంగా నిర్వహించారు. ఈసందర్భంగా పోషకాహారం అవశ్యకతను వివరించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు తాటి రామారావు, దొనకొండ సునిత, గుజ్జర్లపుడి స్వాతి, సూపర్‌వైజర్లు, మోకాళ్ల రమణ, రాధా, గీతాబాయి, అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు పాల్గన్నారు.



## ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**టీమీడియా ,జనవరి8 ,చింతూరు:**చింతూరు మండలం తులసిపాక గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఆటల పోటీలు నిర్వహించారు. కుర్చీ లెమన్ స్పూన్ తదితర ఆటలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు మడిమి శ్రీదేవి కార్యదర్శి పద్మ ,మాజీ జడ్పిటిసి ముర్రం రంగమ్మ, మల్లం సుబ్బమ్మ చిన్నమ్మ రమాదేవి శాంతమ్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కందాల జన్మదిన వేడుకలు



**-సేవాకార్యక్రమాలు**

**టీ మీడియా,జనవరి8,ఖమ్మం రూరల్ :** పాలేరు మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత కందాల ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పొందాల అభిమానులు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఒకరోజు ముందుగానే ఘనంగా నిర్వహించారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22వ 26వ డివిజన్ తో పాటు మద్దులపల్లి లో సైతం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. తొలుత 22వ డివిజన్ సాయి గణేష్ నగర్ లోని కందాల క్యాంపు కార్యాలయంలో కందాల యూత్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధిగ్రస్త పిల్లలకు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కందాల ఉపేందర్ రెడ్డి ప్రారంభించగా వందలాది మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. అదేవిధంగా దివ్యాంగుల కేంద్రంలో కందాల యూత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మానసిక దివ్యంగా పిల్లలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకు పాలు పండ్లు, పుస్తకాలు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ ప్రతి వేడుక సేవా కార్యక్రమంగా కొనసాగాలని, తద్వారా సమాజ సేవ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉంటుందన్నారు. పుట్టినరోజు పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసిన అభిమానులు పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ తిరుమలయపాలెం కూసుమంచి మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాష బోయిన వీరన్న, వేముల వీరయ్య, మాజీ జడ్పిటిసి ఎండపల్లి వరప్రసాద్, కందాల యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.



## సిపిఐ మోటార్ సైకిల్ ర్యాలీ

**-ఇంటింటికి సిపిఐ సభ సందేశం**

**టి మీడియా, జనవరి 8,ఖమ్మం:** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే బహిరంగ సభ జయప్రదం కోరుతూ గురువారం ఖమ్మంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బైపాస్ రోడ్డు సిపిఐ కార్యాలయం వద్ద ర్యాలీని సిపిఐ నగర కార్యదర్శి ఎసెకె జానిమియా జెండా ఊపి ప్రారంభించారు. సిపిఐ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ బైపాస్ రోడ్డు మీదుగా బస్ డిపో, మయూరిసెంటర్, పాత బస్టాండ్, జెడ్పిసెంటర్, ఇల్లందు క్రాస్ -రోడ్డు మీదుగా సిపిఐ కార్యాలయంకు చేరుకుంది. ఈ ర్యాలీని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ జనవరి 18న జరిగే సభ సిపిఐ వందేళ్ల పోరాటాన్ని మరోసారి ప్రజల ముందుకు తేనుందన్నారు. దశాబ్దాల పాటు సాగిన పోరాట చరితను నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ సభ దోహదపడుతుందన్నారు. లక్ష లాది మంది పాల్గొనే ఈ సభకు సిపిఐ నాయకత్వంతో పాటు ముఖ్యమంత్రి -రేవంత్రెడ్డి కూడా హాజరుకానున్నారని సురేష్ తెలిపారు. వందేళ్ల ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగే ఈ సభ సందేశాన్ని ఇంటింటికి ప్రతి వ్యక్తికి తెలిపే కార్యక్రమంలో భాగంగా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని సురేష్ తెలిపారు. ఈ ర్యాలీలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాట వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మ నారాయణ, నూనె శశిధర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి -నానబాల రామకృష్ణ. నాయకులు వరదా నర్సింహారావు, తాటి నిర్మల, బోడా వీరన్న, జ్వాలా నర్సింహారావు, మమత, శంకర్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 15 నాటికి

తక్కువ నిర్వహణ, ఆకర్షణీయం, నీడనిచ్చే మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఖమ్మంలోని మిర్చి యాడ్ ఆధునీకరణ కోసం ప్రభుత్వం 155 కోట్ల 30 లక్షల రూపాయలను కేటాయించిందని, ఆధునీకరణ పనులను రెండు దశలలో చేపట్టాలని నిర్ణయించామని, మొదటి దశలో 114 కోట్ల 96 లక్షల రూపాయలతో పనులు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణలో భాగంగా 7 షెడ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ చేసి 5 షెడ్లను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మార్కెట్ యార్డు వద్ద అవసరమైన టాయిలెట్స్, ఓవర్ హెడ్ ట్యాంక్, ఆర్ఓ ప్లాంట్, సంపు, పంప్ రూమ్, ప్రహరీ గోడ, హై మాస్ లైటింగ్, అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఫైర్ ఫైటింగ్ పైప్స్ వేసే పనులు జరుగుతున్నాయని, ప్రభుత్వం ఇప్పటి వరకు 39 కోట్ల 41 లక్షల రూపాయలు ఖర్చు చేసిందని అన్నారు. ప్రస్తుతం సాగవుతున్న మిర్చి పంట మార్కెట్ కు వచ్చే సమయానికి వినియోగించుకునే విధంగా మార్కెట్ షెడ్లు, ఇతర స్ట్రక్చర్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. తనిఖీల సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్, అధికారులు, తదితరులు ఉన్నారు.



## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట

**టీ మీడియా,జనవరి8,ములకలపల్లి:** ములకలపల్లి సెక్షన్‌లోని సత్యంపేట గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రజాబాట అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్.ఈ మహేందర్(ఆపరేషన్స్), ఏఈ ఆపరేషన్స్ హెచ్టీఎల్టీ లైనులకు పూర్తి మెయింటెనెన్స్ చేశారు. ఒక సింగిల్ ఫేజ్ 15 కేవీఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ ను ప్రమాదాలు జరగాకుండా సురక్షత ఎత్తుకు ఎత్తారు.అదే డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ కు హెచ్టీఎల్టీ ఫ్యూజ్ సెట్లు ఏర్పాటు చేసి ఎర్తింగ్ పూర్తిగా కొత్తగా మార్చి సరిచేశారు. ఎస్ఈ, విద్యుత్ సిబ్బంది మొత్తం గ్రామాన్ని పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి, ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత గ్రామ అభియాన్ పథకం ద్వారా కొత్త విద్యుత్ కనెక్షన్లు ఎలా పొందాలో వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తంగూడెం సర్కిల్ ఎస్ ఈ జి.మహేందర్, పాల్వంచ ఏడిఈ రహీమ్ హుస్సేన్, ముల్కలపల్లి ఏఈ నరేష్, సిబ్బంది మాదారం సర్పంచ్ గంపా సుజాత సత్యంపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాం పంపిణి

### ఘనంగా సీమంతం, అన్నప్రాసన వేడుకలు

**టీ మీడియా,జనవరి08, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలల్లో గురువారం ప్రీ స్కూల్ చిన్నారులకు యూనిఫాంలను అందజేశారు. పోలంపల్లి, వెంకిట్యాతండా, మొట్లగూడెం, పంతులానాయక్‌తండా, చీమలపాడు కేంద్రాలలో నిర్వహించిన వేడుకలలో సర్పంచ్‌లు ధారావత్ హేమలతబాలాజీ, బానోత్ భూలి, పొందుగు పెంటయ్య, బానోత్ ప్రియాంక కుమార్, మాలోత్ లలిత లు చిన్నారులకు యూనిఫాం అందజేశారు. గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన వేడుకలను సాంప్రదాయకంగా నిర్వహించారు. ఈసందర్భంగా పోషకాహారం అవశ్యకతను వివరించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు తాటి రామారావు, దొనకొండ సునిత, గుజ్జర్లపుడి స్వాతి, సూపర్‌వైజర్లు, మోకాళ్ల రమణ, రాధా, గీతాబాయి, అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు పాల్గన్నారు.

## గంగదేవిగుట్ట

కొందరి సహకారంతో పేలుడు పదార్థాలను తెచ్చి గుట్టను ధ్వంసం చేసేందుకు వినియోగించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. కాగా సదరు వ్యక్తి ఎవరు ఆవైపు వెళ్లని సమయంలో గుట్టని డోజర్లతో చదును చేశాడు. దీంతో గుట్టపై ఇప్పటికే సుమారు రెండు ఎకరాలకు పైగా చదును అయ్యింది.

**పట్టించుకోని అధికారులు**

తుమ్మగూడెం నుండి గోపతండకు వెళ్లే రోడ్డును అనుకునీ ఉన్న ఈ గుట్టను ఒక వ్యక్తి యదేచ్ఛగా తవ్వి చదును చేసుకుంటుంటే అధికారులు మాత్రం ఆ వైపుగా చూడకపోవడం గమనార్హం. ఇంత జరుగుతున్న అటువైపు వెళ్ళని అధికారుల తీరుపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తుంటే రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని, అలాగే ఇటువంటి అనుమతులు లేకుండా తవ్వకాలు జరుపుతున్నా ఇటు మైనింగ్ అధికారులు కానీ పట్టించుకోవడం లేదంటూ స్థానికులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. 36 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న గుట్టను అందిన కాడికి దోచుకుంటూ, అక్రమంగా ఆక్రమిస్తున్నటువంటి అక్రమార్కుల పైన ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి వారి పైన కట్టిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## టెట్ పరీక్షలు

నిర్వహించబడినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు, పరీక్ష నియమ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

# పొంగులేటి ఇంట ఆత్మీయ 'మాధురి'యం



**-స్వరాజ్యమ్మ... శ్యామలమ్మల పర్యవేక్షణ**

**టి మీడియా , జనవరి 8, ఖమ్మం:** అధికార హోదా కన్నా ఆత్మీయతకే పెద్దపీట వేస్తోంది తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసం. సంక్రాంతి పండుగ అంటే కేవలం వేడుక మాత్రమే కాదు, తోటి మనుషుల నోరు తీపి చేయడమే అసలైన పండుగ అని చాటుతున్నారు ఆయన సతీమణి మాధురి. ప్రతీ ఏటా తమను నమ్ముకున్న వారికి రుచికరమైన పిండివంటలు అందించే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు.

**ఆప్యాయత వడ్డన**

ఈసారి పిండివంటల తయారీలో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. తన అత్తమ్మ స్వరాజ్యమ్మ... అమ్మ శ్యామలమ్మల పర్యవేక్షణలో ఈ వంటలను సిద్ధం చేయిస్తున్నారు. కుటుంబంలోని ఈ ఇద్దరు పెద్దల సమక్షంలో... పాతకాలపు రుచులు ఉట్టిపడేలా వంటశాల సందడిగా మారింది. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చి... మరీ ముఖ్యంగా ఇంట్లోని పెద్దల మార్గనిర్దేశంలో ఈ వంటకాలు చేయించడం విశేషం.

**ఘుమఘుమలాడే పసందైన రుచులు**

ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రస్తుతం ఓ పెద్ద వంటిల్లులా మారిపోయింది. నేతి అరిసెలు.... ఫ్లవర్ బాదుషాలు... మిక్చర్... నెలవంకలు వంటి నోరూరించే రుచులు అక్కడ సిద్ధమవుతున్నాయి. "మా కోసం నిరంతరం శ్రమించే సిబ్బంది కూడా మా కుటుంబ సభ్యులే" అని మాధురి పేర్కొన్నారు. బయట కొన్న స్వీట్ల కంటే తమ చేతులతో చేసి పెట్టే వంటకాల్లోనే నిజమైన ప్రేమ ఉంటుందని ఆమె నమ్మకం.

**ఏడాది పొడవునా పంచే అనురాగం**

పొంగులేటి కుటుంబానికి పదిమందితో ప్రేమను పంచుకోవడం ఎప్పటి నుంచో ఉన్న అలవాటు. వేసవిలో ఆవకాయ పచ్చడి... ప్రతీ సంక్రాంతి పండుగ వేళ పిండివంటలు పంపడం ఆ కుటుంబానికి ఒక ఆచారంగా మారిపోయింది. ఎన్ని పనులున్నా...



తమను నమ్ముకున్న మనుషులను గౌరవించే ఈ సంస్కృతి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందరి హృదయాలను హత్తుకుంటోంది.



# మహిళా సాధికారతే లక్ష్యంగా సాగాలి

**-యస్.బి.ఐ.టిమహిళా సదస్సులో వక్తల సూచనలు**

**టీ మీడియా,జనవరి8,ఖమ్మం:** స్థానిక స్వర్ణభారతి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో జరిగిన విద్యార్థినుల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర కోశాధికారి యస్. పుణ్యవతి మాట్లాడుతూ గత తరంతో పోలిస్తే నేటి తరం మహిళలు పలు శాస్త్రీయ విజ్ఞాన, పారిశ్రామిక, క్రీడా మరియు పాలనా రంగాలలో రాణిస్తున్నారని, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ వంటి కీలక కార్యక్రమాలలో కూడా తమ సామర్థ్యం, నాయకత్వం మరియు దేశ భక్తిని నిరూపించారని తెలిపారు. కావున అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా సద్వినియోగించుకొంటూ నైపుణ్యాలను పెంపొందించుకుంటూ వ్యక్తిగతంగా ఎదగటమే కాకుండా మహిళలపై జరిగే దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలని, స్వ శక్తిని పెంపొందింప చేసుకొని ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేసి సమాజ మరియు దేశ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాలని తెలిపారు.స్త్రీ కొత్తగా బలమైన శక్తిగా మారాల్సిన అవసరం లేదని, స్త్రీ అంటేనే శక్తి అని, మారాల్సింది వారి ఆలోచనా విధానమని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. అవకాశాల కోసం ఎదురు చూసే బదులు అవకాశాలను కల్పించే స్థాయికి స్త్రీ ఎదిగిందని అభిప్రాయపడ్డారు. గత తరంలో కేవలం ఇంటికే పరిమితమైన మహిళలు నేడు అంతరిక్షంలో సైతం తమ స్థానాన్ని నిలబెట్టుకున్నారని, భవిష్యత్తు స్త్రీలదేనని, మహళలు లేని రంగమే లేదని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి అభిప్రాయపడ్డారు. కుటుంబం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని, కుటుంబ భాద్యత స్త్రీ పై ఉండటం మహిళల ప్రాధాన్యతను సూచిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్. తెలిపారు.ఈ



కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు, విభాగ అధిపతులు డాఎ్ఎ కె. స్ఫూర్తి, డా? సుప్రియ మీనన్, డా? పద్మావతి, డా? యోజన, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ టార్చ్ ర్యాలీకి ఘన స్వాగతం

**టీ మీడియా,జనవరి8,మధిర:** రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే సీఎం కప్ – సెకండ్ ఎడిషన్ స్పోర్ట్స్ టోర్నమెంట్‌కు సంబంధించి టార్చ్ ర్యాలీకి మధిరలో ఘన స్వాగతం లభించింది. ఈ టార్చ్ ర్యాలీ దయం ఎర్రుపాలెం నుంచి ప్రారంభమై మధిర పట్టణం మీదుగా ఖమ్మం వైపు కొనసాగింది.మధిరలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, పాఠశాల విద్యార్థులు, పీఈటీలు, స్థానిక ప్రజలు పాల్గొని ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా యువజన క్రీడ అధికారి టి. సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ సాగింది.ఈ కార్యక్రమానికి మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ , టౌన్ సీఐ రమేష్ , ఎమ్మార్వో రాంబాబు , ఎం.డి.ఓ వెంకటేశ్వర్లు గారు ,మండల విద్యా శాఖ అధికారి వై. ప్రభాకర్, బెజవాడ రవి గారు , ఒలంపిక్



అసోసియేషన్ జిల్లా నెంబర్ కే క్రిస్టఫర్ తదితరులు హాజరై ర్యాలీని ముందుకు నడిపించారు.అలాగే మధిర మినీ స్టేడియం ఇన్‌చార్జ్ కం అడ్మినిస్ట్రేటర్ వై. చిన్ని గారు, కబడ్డీ కోచ్ ప్రవీణ్ కుమార్, షటిల్ కోచ్ సునీల్ గారు, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పీడీ , పీఈటీ , చైతన్య, వేణు, సునీల్, నరసింహారావు, అపర్ణ లు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించారు.